బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జయసింహ గాంధీ నగర్ డివిజన్‌కు చెందిన ఇబ్రహీం కుమారుడు వైద్య చికిత్స కోసం ఎమ్మెల్యే ముఠా గోపాల్ వద్ద దరఖాస్తు చేసుకున్నారు. శనివారం జయసింహ సీఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ. 50,000 చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, ముఠా శివ సింహ పాల్గొన్నారు. - చిక్కడపల్లి

పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు

కల్యాణలక్ష్మి , షాదీముబారక్ చెక్కులు అందజేత

గోల్నాక, జూన్ 22 : కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డల కుటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. శనివారం అంబర్‌పేట ఎస్‌కేజీ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాసీల్దార్ మీరాబాయి, కార్పొరేటర్లు బి.పద్మావెంకట్‌రెడ్డి, వై.అమృత తదితరులతో కలసి 52 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు మాట్లాడుతూ.. ఆడబిడ్డలకు అండగా ఉంటూ వారి పెండ్లిండ్లకు లక్షా నూట పదహారు రూపాయలు అందిస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



అంబర్‌పేట ఎస్‌కేజీ ఫంక్షన్ హాల్‌లో లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్ మొయినుద్దీన్ అన్నారు. కార్వాన్ నియోజకవర్గంలోని 156 మంది లబ్ధిదారులకు ఆయన శనివారం షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో నానల్ నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్‌తో పటు పలువురు ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు. - మెహిదీపట్నం

అరుదైన శస్త్ర చికిత్స

సుల్తాన్‌బజార్, జూన్ 22 : ఉస్మానియా దవాఖాన ప్లాస్టిక్ సర్జరీ విభాగం, ఈఎన్‌టీ దవాఖాన వైద్యులు అరుదైన శస్త్ర చికిత్సను నిర్వహించారు. రోగి విష్ణుకి కుడి చెవి వెనుక భాగంలో అదనపు చర్మం పేరుకుపోవడంతో వైద్య చికిత్సల నిమిత్తం కోఠి ఈఎన్‌టీ దవాఖానాకు వచ్చాడు. పరీక్షించిన వైద్యులు రోగికి వినికిడి సమస్యలు తలెత్తకుండా కణితిని తొలగించిన అనంతరం ఇంప్లాంటు అమర్చాలని నిర్ణయించారు. ఇందుకు ఉస్మానియా ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి రోగి విష్ణును పంపించారు. ఉస్మానియా విభాగాధిపతి డాక్టర్ నాగప్రసాద్ ఆధ్వర్యంలో వైద్యుల బృందం పరీక్షించి, ఈఎన్‌టీ వైద్యుల సమన్వయంతో రోగి విష్ణు కుడి చెవికి కాక్లియర్ ఇంప్లాంట్ శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఈ శస్త్ర చికిత్సతో భవిష్యత్తులో రోగికి వినికిడి సమస్యరాదని డాక్టర్ నాగప్రసాద్ వివరించారు.

శాంతి భద్రతలకు విఘాతం
కలిగిస్తే కఠిన చర్యలు

సుల్తాన్‌బజార్ / కార్వాన్, జూన్ 22 : శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని సౌత్, వెస్ట్‌జోన్ డీసీపీ ఉదయ్‌కుమార్ రెడ్డి అన్నారు. శనివారం కుల్సుంపురా పీఎస్ ఆవరణలో టప్పాచబుత్ర, గుడి మల్కాపూర్ పోలీస్‌స్టేషన్ల పరిధిలోని రౌడీషీటర్లు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన రౌడీ షటర్లకు గట్టి వార్నింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో కుల్సుంపురా ఇన్‌స్పెక్టర్ రామస్వామి, టప్పాచబుత్రా ఇన్‌స్పెక్టర్ రాములు, గుడి మాల్కాపూర్ ఇన్‌స్పెక్టర్ రాజుతో పాటు ఎస్ఐలు,ఏఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజా సమస్యల పరిష్కారానికి పాటుపడుతున్నట్లు గోషామహల్ ఎమ్మెల్యే టి. రాజాసింగ్ అన్నారు. జాంబాగ్ డివిజన్ ఫ్లవర్ మార్కెట్‌లో రూ.26 లక్షల వ్యయంతో నిర్మించ తలపెట్టిన నూతన పైప్‌లైన్ నిర్మాణ పనులను గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు వి.పాండుయాదవ్, బేగంబజార్ కార్పొరేటర్ శంకర్ యాదవ్, జాంబాగ్ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌తో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గోషామహల్ నియోజకవర్గంలోని వాడ వాడలా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. నాయకులు వనమాల గోపాల్, ఎం. కృష్ణ, మయూర్, అనిల్‌యాదవ్, దాసరి అనిల్, రేణుక, కాజల్, రఘు, సందీప్, ప్రవీణ్ పాల్గొన్నారు. - అబిడ్స్

డీసీటీఓపై చర్యలు తీసుకోవాలి

అబిడ్స్, జూన్ 22 : వాణిజ్య పన్నుల శాఖ చార్మినార్ డివిజన్ మొబైల్ టీమ్ డీసీటీఓ జగన్‌మోహన్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని బేగంబజార్ సర్కిల్ డీసీటీఓ సదాలక్ష్మి డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి, కమిషనర్ టీకే శ్రీదేవిలకు జగన్ మోహన్‌పై లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ నెల 19 న గోషామహల్ రవి పెట్రోల్ పంప్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా చార్మినార్ మొబైల్ టీం డీసీటీఓ జగన్‌మోహన్ అక్కడికి వచ్చి వాహనాలు తనిఖీలు ఎందుకు చేస్తున్నావంటూ తన పట్ల దురుసుగా ప్రవర్తించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. గుట్కా వాహనాలు, పాన్ మసాల వాహనాలు, ట్రాన్స్‌పోర్ట్ వాహనాలను తనిఖీ చేయవద్దంటూ తన పట్ల అమర్యాదగా ప్రవర్తించారన్నారు. ఘటనా స్థలానికి జగన్‌మోహన్‌ను పిలిపించి డీసీటీఓ అధికారిగా విధులు నిర్వహిస్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని పోలీసులు ఆయనను ప్రశ్నించడంతో అప్పుడు ఆయన తిరుగుముఖం పట్టారని డీసీటీఓ సదాలక్ష్మి తెలిపారు. చార్మినార్ డివిజన్ జాయింట్ కమిషనర్ రాజేశ్ కుమార్ ఇచ్చిన ఆదేశాల మేరకు తాను తనిఖీలు చేసినట్లు వివరించారు. అంతే కాకుండా న్యాయపరంగా విధులు నిర్వహిస్తుంటే దౌర్జన్యానికి పాల్పడిన అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్, ఉన్నతాధికారులను సదాలక్ష్మి కోరారు.

'కళాపూర్ణోదయం-పరిచయం' పుస్తకావిష్కరణ

రవీంద్రభారతి, జూన్ 22 : తెలుగు ప్రచురణల నుంచి వచ్చిన 108వ పుస్తకం పింగళి సూరన విరచిత కళాపూర్ణోదయ కావ్యానికి శ్రీ బాలాంత్రపు వెంకటరమణ రచించిన 'కళాపూర్ణోదయం-పరిచయం' అనే గ్రంథావిష్కరణ సభ శనివారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఓలేటి పార్వతీశం, మల్లాప్రగడ శ్రీమన్నారాయణమూర్తి విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. పాలపర్తి హవీలా గ్రంథ సమీక్ష చేశారు.

కబ్జా చేస్తే చట్టపరమైన చర్యలు

చిక్కడపల్లి, జూన్ 22 : హిమాయత్‌నగర్ మండల పరిధిలో ప్రభుత్వ స్థలాల కబ్జాలకు పల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాసీల్దార్ డి.సంధ్యారాణి అన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని హిమాయత్‌నగర్ తాసీల్దార్ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడారు. మండల పరిధిలోని మూసీ నాలా పరీవాహక ప్రాంతాల్లో కబ్జాకు పాల్పడ్డ వారిపై కేసులు కూడా నమోదు చేశామని తెలిపారు. అనుమతులు లేకుండా బోర్ వెల్ వేసిన వారిపై కూడా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

కోర్టు తీర్పు పట్ల బీఆర్ఎస్ నేతల హర్షం

నాంపల్లి కోర్టులు, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునేందుకు ఆయన ఇంటికి సీఎం రేవంత్‌రెడ్డి రాకపట్ల నిరసన వ్యక్తం చేసిన బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్కసుమన్, పార్టీ నేతలు తుంగబాలు, బాల్‌రాజ్‌యాదవ్‌తో పాటు మరో 9మందిపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నిందితులను విడుదల చేయరాదని పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభ్యంతరం వ్యక్తం చేస్తూ వాదించారు. అర్నెష్ వర్సెస్ స్టేట్ ఆఫ్ బీహార్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం 41-ఏ నోటీసులు జారీ చేయాలని, పోచారంను కలిసి మాట్లేందుకు ఆయన ఇంటికి చేరుకున్న నేతలపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసినప్పటికీ వారిపై

పోలీసులు కేసు నమోదు చేయకుండా బీఆర్ఎస్ నేతలపై తప్పుడు కేసు నమోదు చేసినట్లు కోర్టుకు వివరించారు. న్యాయవాదులు జి.కిరణ్‌కుమార్, జక్కుల లక్ష్మణ్, లలితారెడి 3వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట వాదనలు వినిపించారు. వాదనలు విన్న కోర్టు రిమాండ్‌ను నిరాకరిస్తూ పదివేల స్వంతపూచీకత్తుపై నిందితులను విడుదల చేయడంతో నేతలు హర్షం వ్యక్తం చేశారు.

గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్
డ్రగ్స్, 24.6 కిలోల గంజాయి స్వాధీనం

అబిడ్స్, జూన్ 22 : వేర్వేరుగా గంజాయి, డ్రగ్స్ రవాణా చేస్తున్న నలుగురిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు అరెస్ట్ చేసి వారి నుంచి డ్రగ్స్‌ను, ధూల్‌పేట్‌లో 3 కేసులలో 24.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు ప్రైవేట్ ట్రావెల్స్‌లో డ్రగ్స్ రవాణా అవుతున్నట్లు అందిన సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ మహేశ్, ఎస్ఐ రూప పంజాగుట్ట మెట్రో స్టేషన్ వద్ద తనిఖీలు నిర్వహించారు. భరత్‌సాయి నుంచి 16 గ్రాముల ఎండీఎంఎ డ్రగ్స్, ఫోన్, ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నారు. పి. దీపక్ నుంచి 22 కిలోలు, లడ్డుసింగ్ నుంచి 1.5 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసులను నమోదు చేసినట్లు హైదరాబాద్ జోన్ అసిస్టెంట్ కమిషనర్ ఎ. అనిల్ తెలిపారు.

ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన రఘురాంరెడ్డిని శనివారం కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం నాయకులు, నాంపల్లి సీనియన్ నాయకుడు సయ్యద్ ఫరూఖ్‌పాషా ఖాద్రి కలిసి సన్మానించారు. - మెహిదీపట్నం

డీసీపీ పర్యటన

దొంగతనానికి వచ్చి గుర్తు తెలియని యువకుడి మృత్యువాత పడ్డ నిర్మాణంలో ఉన్న భవనం ప్రాంతాన్ని శనివారం సాయంత్రం దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా దొంగను కొట్టడానికి ప్రయత్నించి గాయాలకు గురైన బాధితులను

ఘటన గురించి డీసీపీ అడిగి తెలుసుకున్నారు. ధైర్యం ప్రదర్శించి దొంగ దాడి నుంచి తప్పించుకున్న ఇద్దరినీ అభినందించారు. - మెహిదీపట్నం

సన్మానం

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన మారం జగదీశ్వర్‌ను, డాక్టర్ ఎస్ఎం ముజీ బ్హుస్సేనీలను టీఎన్జీవో స్కూల్ ఎడ్యుకేషన్ యూనిట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, కార్యదర్శి ఎం. భాస్కర్‌లు నాంపల్లి టీఎన్జీవో భవన్‌లో కలిసి సన్మానించారు. టీఎన్జీవో కేంద్ర సంఘం కోశాధికారి రామినేని శ్రీనివాస్‌రావు, ఉపాధ్యక్షుడు కొండల్‌రెడ్డి పాల్గొన్నారు. - సుల్తాన్‌బజార్

నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

సుల్తాన్‌బజార్, జూన్ 22 : నిరుద్యోగుల సమస్యలపై బీజేవైఎం కదం తొక్కింది. ఈ మేరకు శనివారం నిర్వహించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ముట్టడి ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీసింది. ఒకేసారి బీజేవైఎం నాయకులు,కార్యకర్తలు టీజీపీఎస్సీ కార్యాలయం లోపలికి వెళ్లేందుకు యత్నించారు. దీంతో పోలీసులు అడ్డుకొని బీజేవైఎం నాయకులను,కార్యకర్తలను అరెస్టు చేసి అక్కడి నుండి తరలించారు. బీజేవైఎం అధ్యక్షుడు ఎస్. మహేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహేశ్ నామాని మాట్లాడుతూ..గ్రూప్-2,గ్రూప్-3 నోటిఫికేషన్‌లలో అదనంగా పోస్టులను పెంచాలని అన్నారు. 25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్‌సీని నిర్వహించాలని అన్నారు. లేని పక్షంలో బీజే వైఎం ఆధ్వర్యంలో పెద్దెత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని డిమాండ్ చేశారు.

ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన మందకృష్ణ

రవీంద్రభారతి, జూన్ 22 : 30 ఏళ్ల నుంచి వర్గీకరణ పేరుతో మందకృష్ణ మాదిగ తన స్వలాభం కోసం కోట్ల రూపాయలకు మాదిగల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టారని తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్ అన్నారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల వర్కింగ్ చైర్మన్లతో కలిసి చెరుకు రాంచందర్ మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగానికి విరుద్ధమని.. ఆర్టికల్ 341 ప్రకారం ఎస్సీ వర్గీకరణ చేయడానికి వీలు కాదని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అన్ని రాజకీయ పార్టీలు గౌరవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ చైర్మన్లు బేర బాలకిషన్, ఎస్.నాను, ఆర్.మల్లేశ్, దాసరి భాస్కర్, బిట్ల శ్రీనివాస్, ఎస్.నగేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలి

ముషీరాబాద్, జూన్ 22: ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో వచ్చే నెల 7న వరంగల్‌లో నిర్వహించతలపెట్టిన మాదిగల ఆత్మగౌరవ కవాతును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు టీవీ నరసింహ మాదిగ కోరారు. శనివారం ముషీరాబాద్ భారత్ సేవా సంఘం కమ్యూనిటీహాల్‌లో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు వర్గీకరణ సాధించడం కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావడమే లక్ష్యంగా మాదిగల ఆత్మగౌరవ కవాతు

సమావేశంలో పాల్గొన్న టీవీ నరసింహ

నిర్వహించతలపెట్టినట్లు చెప్పారు. నియోజకవర్గం ఇన్‌చార్జి గజ్జెల రాజశేఖర్ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో మల్లికార్జున్, రోషన్ వినాయకరావు, ఎల్లయ్య, శ్రీకాంత్, దశరథ, నరేశ్, రాజు, నాగేశ్, వెంకటయ్య పాల్గొన్నారు.

పలు కోర్సుల్లో బ్యాక్‌లాగ్స్
రాసేందుకు వన్‌టైమ్ ఛాన్స్

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 22: ఓయూ పరిధిలోని వివిధ కోర్సులు పూర్తి చేసి బ్యాక్‌లాగ్ సబ్జెక్టులు మిగిలిన విద్యార్థులకు వన్‌టైమ్ చాన్స్ కల్పించినట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు శనివారం తెలిపారు. బీఈడీ, ఎంఈడీ, బీపీఈడీ, ఎంపీఈడీ, బీఈడీ, ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ కోర్సుల్లో పరీక్షలకు హాజరయ్యేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించినట్లే పేర్కొన్నారు. అన్ని సెమిస్టర్ల ఫీజును వచ్చే నెల 10లోగా, రూ. 300 అపరాధ రుసుంతో 12 లోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న సిలబస్, పరీక్షా విధానంలోనే అభ్యర్థులు పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. పరీక్షలను ఆగస్టులో నిర్వహించనున్నట్లు తెలిపారు. వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని, ఇతర వివరాలకు www.osmania.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని తెలిపారు.

ఎంఈ, ఎంటెక్ రీవాల్యుయేషన్
ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 22: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంఈ, ఎంటెక్ పరీక్షలకు సంబంధించి రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, మూడో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లే పేర్కొన్నారు. ఫలితాలను www.osmania.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

వివిధ కోర్సుల
రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 22: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షల ఫలితాలకు సంబంధించి రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు కోరుతున్నట్లు ఓయూ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) అన్ని సెమిస్టర్ల మెయిన్, బ్యాక్‌లాగ్, పీజీ డిప్లొమా ఇన్ కలినరీ ఆర్ట్స్ మొదటి సెమిస్టర్ మెయిన్ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు తమ మార్కుల మెమోలను మూడు వారాల తరువాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవచ్చని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, ఈ నెల 29 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రూ.200 అపరాధ రుసుముతో వచ్చే 1 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 29లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు www.osmania.ac.in వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

బాలికలకు భరోసా.. సుకన్య సమృద్ధి యోజన ఖాతా

● వందమంది బాలికలకు ఖాతాలను తెరిచిన యూపీఎస్సీ ర్యాంకర్లు

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 22 : బాలికల భవిష్యత్‌కు సుకన్య సమృద్ధి యోజన పథకం భరోసా ఇస్తున్నదని పలువురు వక్తలు పేర్కొన్నారు. పేద బాలికలకు చేయూతనం దించేందుకు భారత తపాలా శాఖ 'స్ఫూర్తి' కార్యక్రమాన్ని చేపట్టింది. శనివారం ఉస్మానియా యూనివర్సిటీలోని జామై ఉస్మానియా పోస్టాఫీస్‌లో పోస్ట్ మాస్టర్ జనరల్ టీఎం శ్రీలత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 64 మంది యూపీఎస్సీ-24 ర్యాంకర్లు పాల్గొని వంద మంది బాలికలకు సుకన్య సమృద్ధి యోజక ఖాతాలు తెరిచి వారి ఉజ్వల భవిష్యత్‌కు బాటలు వేశారు. ఐఆర్ఎస్ అధికారులు నరసింహారెడ్డి, అనురాగ్‌సింగ్, ఐఆర్ఏఎస్ అధికారి రాంరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై సుకన్య ఖాతాలతోపాటు బాలికల తల్లిదండ్రులు, సంరక్షకులకు

జామై ఉస్మానియా పోస్టాఫీసు వద్ద సుకన్య సమృద్ధి ఖాతా పుస్తకాలతో బాలికలు, వారి తల్లిదండ్రులు, యూపీఎస్సీ ర్యాంకర్లు, భారతీయ తపాలాశాఖ అధికారులు

ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ డిజిటల్ అకౌంట్లనూ తెరిచారు. ఈ సందర్భంగా పోస్ట్‌మాస్టర్ జనరల్ శ్రీలత మాట్లాడుతూ.. సుకన్య సమృద్ధి యోజనా ఖాతాలను కేంద్రప్రభుత్వం 2015లో భేటీ బచావో, భేటీ పడావో నినాదంలో భాగంగా బాలికల భవిష్యత్ కోసం ఈ పథకాన్ని ప్రారంభించిందన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 3,89, 24,105 ఖాతాలను తెరిచారని వివరించారు. అందులో కేవలం పోస్టాఫీస్‌ల ద్వారానే 3,24,66,947 ఖాతాలు తెరిచారని, రాష్ట్రంలో 10,54,062 ఖాతాలు తెరిచారని చెప్పారు.

బోనాలకు రావాలని..

గోల్కొండ ఆషాఢ బోనాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి రావాలంటూ కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి గోల్కొండ జగదాంబిక ఆలయ కమిటీ సలహాదారు సిరుగుమల్లె రాజువస్తాద్ ఆహ్వానించారు. జూలై 7న లంగర్‌హౌస్‌లో బోనాల ప్రారంభోత్సవం ఉంటుందన్నారు. శనివారం రాజువస్తాద్ కేంద్ర మంత్రిని కలిసి సన్మానించారు. - అబిడ్స్

గోల్కొండ కోట జగదాంబిక ఎల్లమ్మ ఆలయంలో దేవాదాయ శాఖ అధికారులు బోనాల సన్నాహాలు ముమ్మరం చేశారు. ఎల్లమ్మ ఆలయ ఈవో శ్రీనివాసరాజు సూచనల మేరకు శనివారం గోల్కొండ బోనాల కులవృత్తుల సంఘం అధ్యక్షుడు సాయిబాబా చారి, మహంకాళి ఆలయ పూజారి సురేశ్‌చారి పనులను పరిశీలించారు. - మెహిదీపట్నం

జీఓ 58,59ల ప్రకారం స్థలాలు రిజిస్ట్రేషన్ చేయాలి

గాంధీనగర్‌లోని ఎస్సార్టీ క్వార్టర్స్‌లోఉన్న అదనపు స్థలాలు జీవో 58,59ల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయాలని ఎస్సార్టీ, టీఆర్టీ క్వార్టర్స్ బస్తీవాసులు శనివారం రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్‌కుమార్ యాదవ్‌ను కలిసి వినతిపత్రం ఇచ్చారు. బస్తీ నాయకుడు నర్మెట్ట మల్లేశ్ మాట్లాడుతూ.. 2014లో గత ప్రభుత్వం విడుదల చేసిన జీవో 58,59ల ప్రకారం ఎస్సార్టీ క్వార్టర్స్‌లోని కొందరు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. మరో150 మంది కార్మికులు రిజిస్ట్రేషన్‌కు 2021లో దరఖాస్తులు చేయగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా తమ స్థలాల రిజిస్ట్రేషన్‌కు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ అనీల్‌కుమార్‌యాదవ్

సానుకూలంగా స్పదించారని తెలిపారు. మారిశెట్టి నర్సింగ్ రావు, ఎన్.కృష్ణ, గుండు జగదీశ్ బాబు, మహేందర్, ఎండీ ఖాజ, ఎండీ నజీర్, ఆకాశ్, దేవయ్య, కుమార స్వామి, అభిషేక్ పాల్గొన్నారు. - చిక్కడపల్లి

తెలంగాణ భాషాసాంస్కృతిక శాఖ, తెలంగాణ రచయితల సంఘం జంటనగరాల ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో గడ్డం సులోచన రచించిన 'మాటల చెట్టు' పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ చైర్మన్ నందిని సిధారెడ్డి విచ్చేసి పుస్తకాన్ని ఆవిష్కరించారు. గడ్డం సరోజిని, గడ్డం రంగారెడ్డి, డా. ఉదాల నారాయణ, బెల్లం కొండ సంపత్ కుమార్, శ్రీరాములు పాల్గొన్నారు. - రవీంద్రభారతి

రైలు ఢీకొని వ్యక్తి మృతి

కాచిగూడ : పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ హెడ్‌కానిస్టేబుల్ చిమ్నానాయక్ వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి(35)శనివారం ఆర్ట్స్‌కాలేజీ-సీతాఫల్‌మండీ రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియాకు తరలించారు. కాకి రంగు ప్యాంట్, సిమెంట్ రంగు టీషర్ట్ ధరించి, ఎత్తు 5.4 ఉన్నట్లు తెలిపారు. వివరాలకు 8712568495లో సంప్రదించాలని కోరారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కృషి

అబిడ్స్, జూన్ 22 : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను